# నవతరం

సామాజిక, రాజకీయ తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 195 | పేజీలు - 4 | వెల : 5/- | సోమవారం, జూలై 13, 2026

ఎడిషన్ ఇన్ ఛార్జ్ : నవచైతన్య శిరిగిరి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమండ్రి



**PUBLIC NOTICE**

My Original SSC Passed Certificate has been lost. The particulars are as follows:Name: B. Sai KrishnaFather's Name: Late Basuru Varada RajuluIf anybody finds the above certificate, kindly return it to the undersigned or contact me at the number given below. I also request the concerned authorities to treat this publication as intimation of loss and kindly issue a Duplicate SSC Passed Certificate.Contact: +91 9603892158Sd/-B. Sai Krishna


### సీఆర్డీఏ ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలకు


## ఏపీ ప్రభుత్వం ఊరట




**అమరావతి, జులై 12 :** సీఆర్డీఏ ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఊరట కల్పించింది. ట్రంకు రోడ్ల నిర్మాణంలో నివాసాలను కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలకు జీవన భృతిని రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచాలని నిర్ణయించింది. 12 నెలల పాటు నెలకు రూ.10 వేల జీవన భృతి అందించనుంది. ఇంటి అద్దెతో కలిపి జీవన భృతి చెల్లింపునకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఏపీసీఆర్డీఏ చర్చల విధానంలో సవరణలు చేసింది. జులై 7వ తేదీన జరిగిన 63వ ఏపీసీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంది. సవరించిన జీవన భృతి అమలు చేయాలని ఏపీసీఆర్డీఏ కమిషనర్‌కు ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ల్యాండ్ పూలింగ్ రైతులకు రుణమాఫీ అమలు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాజధానిలో రెండో దశలో ల్యాండ్ పూలింగ్ రైతులకు ఏపీ సర్కార్ యాన్యుటీ పెంచింది. మెట్ట భూములకు ఎకరాకు రూ.30 వేల నుంచి రూ.40 వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. జరీబు భూములకు ఎకరాకు రూ.50 వేల నుంచి రూ.60 వేలకు పెంచింది. 2024 జూన్ 12వ తేదీ తర్వాత ఒప్పందం చేసిన రైతులకు ఇది వర్తిస్తుందని స్పష్టం చేసింది. పదేళ్ల పాటు యాన్యుటీ చెల్లింపులు చేయాలని నిర్ణయించింది. జ=ణూ ల్యాండ్ పూలింగ్ స్కీమ్ నిబంధనల్లో సవరణలు చేసింది. రూ.10 వేల చొప్పున మెట్ట, జరీబు భూముల యాన్యుటీని ఏపీ సర్కార్ పెంచింది.

### నీళ్ల విషయంలో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తానంటే

## ఊరుకునేది లేదు




**హైదరాబాద్, జులై 12 :** మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నీటి విడుదలపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్?రావు ఘాటుగా స్పందించారు. దమ్ముంటే నీళ్లు వదలాలని డిమాండ్ చేశారు. ఎన్?డీఎస్?ఏ నివేదికే ఆధారం అంటున్న ప్రభుత్వం దాని విశ్వాసనీయత ఏపాటిదో తెలుసుకోవాలని హితావు పలికారు. 31 నెలలుగా ముఖ్యమంత్రిగా పని చేసినా రేవంత్ రెడ్డికి ఇంకా విషయం పరిజ్ఞానం పెరగలేదన్నారు. మొన్నటి వరకు నిపుణులుగా భావించిన ఇంజనీర్లే నేడు కిలేడి వాళ్లుగా కనిపిస్తున్నారా అని హరీశ్ రావు ప్రశ్నించారు. రైతుల కోసం నీళ్లు అడిగితే సీఎం తమ రక్తం అడుగుతున్నారని అయినా సరే తమ రక్తం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.రేవంత్ రెడ్డికి అవగాహన రాలేదు : నీళ్ల విషయంలో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తానంటే ఊరుకునేది లేదని హరీశ్‌రావు హెచ్చరించారు. కన్నెపల్లి పంప్ హౌస్ కటిక నొక్కమంటే విపక్షాల కంఠం నొక్కుతున్నారని విమర్శిం చారు. ప్రతిపక్షాల మీద ఉన్న శ్రద్ధ రైతుల పం టల మీద లేదన్నారు. మేడిగడ్డ మీద సీఎం రేవంత్‌రెడ్డి చెప్పేవన్నీ అవాస్తవాలని విమర్శిం చారు. సీఎంగా 31 నెలలు పూర్తయినా, కాళేశ్వరంపై రేవంత్ రెడ్డికి అవగాహన రాలేదని ఎద్దేవా చేశారు.

### మట్టి దోపిడీపై

# ఎంక్వయిరీ ఎక్కడ..?

## బాల కార్మికుల వ్యవహారంపై చర్యలేవి..?

- జిన్నెల వాగు మట్టి అక్రమాలపై ఎమ్మార్వో హామీ గాలికేనా..?
- మైనర్ బాలుడితో జేసీబీ పని చేయించినా స్పందించని అధికారులు
- రెవెన్యూ, కార్మిక శాఖల నిర్లక్ష్యంపై గ్రామస్థుల ఆగ్రహం

**నవతరం ప్రతినిధి: ఖమ్మం,భద్రాద్రి జిల్లా**

అశ్వారావుపేట మండలం, కేశప్పగూడెం--అల్లాడి గుంపు రహదారిపై జిన్నెల వాగుపై నిర్మిస్తున్న ప్రభుత్వ వంతెన పనుల్లో వెలుగులోకి వచ్చిన మట్టి అక్రమాల వ్యవహారంపై విచారణ నిర్వహిస్తామని హామీ ఇచ్చిన మండల రెవెన్యూ అధికారి (ఎమ్మార్వో) ఇప్పటివరకు ఎలాంటి విచారణ చేపట్టకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ప్రజల ఫిర్యాదులు, విలేకరుల వద్ద ఉన్న ఫోటోలు, వీడియోలు, ఆధారాలు ఉన్నప్పటికీ సంబంధిత శాఖలు ఇప్పటికీ చర్యలకు దిగకపోవడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఈ వ్యవహారంలో మరో తీవ్రమైన అంశం ఏమిటంటే, భారీ జేసీబీ యంత్రాన్ని సుమారు 16 సంవత్సరాల మైనర్ బాలుడితో నడిపించిన ఘటన వెలుగులోకి వచ్చినప్పటికీ ఇప్పటివరకు కార్మిక శాఖ, రెవెన్యూ శాఖ లేదా పోలీసు శాఖ నుంచి ఎలాంటి చర్యలు కనిపించలేదు. ప్రమాదకర యంత్రాలను మైనర్లతో నడిపించడం చట్టరీత్యా తీవ్రమైన ఉల్లంఘనగా పరిగణించబడుతున్నప్పటికీ అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

ఇప్పటికే నీటిపారుదల శాఖ అధికారులు తమ శాఖ నుంచి జిన్నెల వాగు నుంచి మట్టి తరలింపునకు ఎలాంటి అనుమతి ఇవ్వలేదని స్పష్టం చేసినట్లు సమాచారం. అనంతరం ఎమ్మార్వో గ్రామస్థుల ఫిర్యాదుల మేరకు విచారణ నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ప్రకటించినా, ఆ హామీ ఇప్పటివరకు అమలులోకి రాలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.













వంతెన నిర్మాణం పేరుతో వందలాది ట్రాక్టర్ లోడ్ల మట్టిని ప్రైవేటు భూములకు తరలించారనే ఆరోపణలు, వాగు సహజ స్వరూపాన్ని మార్చారనే అభియోగాలు, మైనర్ బాలుడితో భారీ యంత్రాన్ని పనిచేయించిన ఘటన వంటి అంశాలపై సమగ్ర విచారణ జరగకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వ పనుల్లో చట్టాల అమలు కేవలం పేరుకేనా అనే ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.

జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని రెవెన్యూ, నీటిపారుదల, గనులు, కార్మిక, పోలీసు శాఖలతో సంయుక్త విచారణ నిర్వహించి వాస్తవాలను వెలికితీయాలని, బాల కార్మిక వ్యవస్థకు పాల్పడిన వారిపై, అక్రమ మట్టి తరలింపుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

బాక్స్ ఐటమ్ : సమాధానం చెప్పాల్సింది ఎవరు..?

విచారణ చేస్తామని చెప్పిన ఎమ్మార్వో హామీ ఏమైంది..?

మైనర్ బాలుడితో జేసీబీ నడిపించిన ఘటనపై కార్మిక శాఖ ఎందుకు స్పందించలేదు..?

అక్రమంగా తరలించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న మట్టిపై అధికారిక విచారణ ఎక్కడ..?

ప్రభుత్వ పనుల్లో చట్టాల ఉల్లంఘన జరిగినా అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు..?


### కాళేశ్వరం అవినీతిపై

# చర్యలు ఎక్కడ?



**హైదరాబాద్:** కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన మాట్లాడు తూ.. కేసీఆర్ కుటుంబ సభ్యులతో రేవంత్ రెడ్డికి రహస్య సంబంధాలు ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కేసీఆర్ కు టుంబం నుంచి లక్ష కోట్ల రూపాయలు వసూలు చేస్తామని చెప్పారని, ఆ హామీ ఏమైందని ప్రశ్నిం చారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలు, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న అవినీతి వ్యవహారాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వానికి విచారణ సంస్థలు లేవా? లేక విచారణను ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటోందా? అని నిలదీశారు. బీజేపీ ఎంపీలు, ప్రజాప్రతినిధు లను విమర్శించే ముందు సీఎం రేవంత్ రెడ్డి ఆత్మపరిశీలన చేసుకోవాలని కిషన్ రెడ్డి సూచించారు.సింగరేణి భరోసా యాత్రరాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సోమవారం నుంచి రెండు రోజుల పాటు 'సింగరేణి భరోసా యాత్ర' నిర్వహిస్తున్నట్లు కిషన్ రెడ్డి ప్రకటించారు. ఈ యాత్రలో బీజేపీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ పాల్గొంటారని తెలిపారు.

## ఇక సెలవు



**మైసూరు :**మైసూరులో అధికారిక లాంఛనాలతో జానకమ్మ అంత్యక్రియలు పూర్తిజానకమ్మకు కన్నీటి వీడ్కోలు- తెలుగు బ్రాహ్మణ సంప్రదాయం ప్రకారం ఎస్. జానకి అంత్యక్రియలు- అంతిమయాత్రలో భారీగా పాల్గొన్న అభిమానులుగానకోకిల ఎస్. జానకి అంత్య క్రియలు ఆదివారం సాయింత్రం ముగిశా యి. కర్ణాటక ప్రభుత్వం జానకమ్మ అంత్య క్రియలను మైసూరులో అధికారిక లాం ఛనాలతో జరిపించింది. ఆమె అంతిమ యాత్రలో పెద్ద సంఖ్యలో ప్రజలు, అభిమా నులు పాల్గొన్నారు. జానకియమ్మ కోరిక మేరకు కణియనహుండి ఫామ్‌హౌస్‌లో కుటుంబ సభ్యులు సంస్కారాలు జరి పించారు.

### పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 19న

## ఆల్-పార్టీ మీటింగ్

**ఢిల్లీ, జులై 12:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ఒక రోజు ముందు, అనగా జులై 19న ఉదయం 11 గంటలకు కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చింది. ఈ భేటీలో ప్రభుత్వం తన ఎజెండాను వివరించనుండగా, ప్రతిపక్షాలు తాము సభలో లేవనెత్తే కీలక అంశాలను ప్రస్తావి ంచే ప్రస్తావించే అవకాశం ఉంది.కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సోషల్ మీడియా వేదికగా తెలిపిన వివరాల ప్రకారం.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదంతో ఈ వర్షాకాల సమావేశాలు జులై 20 నుంచి ఆగస్టు 13 వరకు జరగనున్నా యి. దేశ ప్రయోజనాలకు సంబంధించిన అం శాలపై అర్థవంతమైన చర్చలు, నిర్ణయాలు ఈ సమావేశాల్లో జరుగుతాయని ఆయన పేర్కొన్నా రు.ఈసారి పార్లమెంట్ సమావేశాలు ఉత్కం ఠభరితంగా సాగే సూచనలు కనిపిస్తున్నాయి. ఇటీవలి కాలంలో పలు ప్రతిపక్ష పార్టీలలో వచ్చిన అంతర్గత మార్పులు, చీలికలు సభలో కొత్త సమీకరణాలకు దారితీయనున్నాయి.



అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ)లో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. లోక్‌సభలో ఆ పార్టీకి చెందిన 20 మంది ఎంపీలు 'నేషనల్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా'లో విలీనమయ్యారు. వీరంతా లోక్‌సభలో తమకు ప్రత్యేక సిట్టింగ్ ఏర్పాట్లు చేయాలని కోరారు. వర్గానికి చెందిన ఆరుగురు లోక్‌సభ ఎంపీలు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే నేతృత్వంలోని శివసేనలో చేరారు. ఏడుగురు రాజ్యసభ ఎంపీలు బీజేపీ గూటికి చేరడం గమనార్హం.

# రూ. 521 కోట్లతో కాజీపేట రైల్వే హబ్.. త్వరలోనే ఇంటర్‌సిటీ కోచ్‌ల కోసం ఐసీఎఫ్ టెండర్లు



**హైదరాబాద్ :** ముంబై, ఢిల్లీ, చెన్నై, బెంగళూరు వంటి దేశ ంలోని ప్రధాన నగరాల మధ్య నడిచే నెక్స్ట్ జనరే షన్ అత్యాధునిక ఇంటర్‌సిటీ ప్యాసింజర్ రైళ్లు త్వరలోనే తెలంగాణ రాష్ట్రం నుంచి పట్టాలెక్క బోతున్నాయి. ఇందుకు సంబ ంధించి చారిత్రాత్మక రైల్వే ఉత్పాదక కేంద్రంగా మారేందుకు కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ సర్వసిద్ధమవుతోంది. కాజీపేట కర్మాగారంలో సరికొత్త ఇంటర్‌సిటీ కోచ్‌ల తయారీ కోసం చెన్నైకి చెందిన ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ త్వరలోనే అంతర్జాతీయ టెండర్లను పిలవనుం ది. దాదాపు రూ. 521 కోట్ల భారీ అంచనా వ్యయంతో అత్యాధునిక సాంకేతికతతో నిర్మితవ ువుతున్న ఈ భారీ రైల్వే ఉత్పాదక కేంద్రం పనులు చివరి దశకు చేరుకున్నాయి. రానున్న కొద్ది నెలల్లోనే ఈ కర్మాగార నిర్మాణ పనులు పూర్తిగా పూర్తి కానున్నాయి. గరిష్ఠంగా గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా రూపొందించిన ఈ ఆధునిక రైళ్లను.. ప్రధానంగా 300 కిలోమీటర్ల లోపు ఉండే స్వల్ప, మధ్యస్థ దూర ప్రయాణాల కోసం ఉపయోగించనున్నారు. ఇవి పొరుగున ఉన్న పట్టణాలు, నగరాల మధ్య అత్యంత వేగవంత మైన, సౌకర్యవంతమైన కనెక్టివిటీని అందిస్తాం ు. రాబోయే ఐదేళ్ల కాలంలో కాజీపేట కేంద్రం గా దాదాపు 200 ఇంటర్‌సిటీ రైల్‌సెట్లను తయారు చేయాలని భారతీయ రైల్వే శాఖ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఇక్కడ వాణిజ్యప రమైన ఉత్పత్తి ప్రారంభమైన తర్వాత.. తదుపరి తరం ప్రయాణికుల రోలింగ్ స్టాక్ తయారీలో ఈ తెలంగాణ ఫ్యాక్టరీ దేశంలోనే అతిపెద్ద హబ్‌లలో ఒకటిగా అవతరించనుంది. కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌లో ఇప్పటికే 95 శాతం నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తయ్యాయని, ఈ ఏడాది చివరి నాటికి ఇక్కడ ఉత్పత్తి ప్రారంభమయ్యే అవకాశం ఉందని దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులు తెలిపారు. అంతేకాకుండా.. ఈ కర్మాగారంలోనే వందే భారత్ కోచ్‌లతో పాటు అన్ని రకాల ఆధునిక ప్రయాణికుల రైళ్లను తయారు చేసేందుకు వీలుగా ఫ్లెక్సిబుల్ డిజైన్‌ను రూపొందించినట్లు ఆయన వివరించారు. రోజూ ప్రయాణించే ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారవేత్తల అవసరాలను తీర్చేలా, తక్కువ ఖర్చుతో కూడిన షటిల్ సర్వీసులుగా ఈ ట్రైన్లను రైల్వే శాఖ ప్రవేశపెట్టనుంది. ఈ రైళ్లలో ప్రయాణికుల కోసం అనేక రకాల అత్యాధునిక సదుపాయాలు కల్పించనున్నారు. ప్రతి రైలులో మొత్తం 20 కోచ్‌లు ఉంటాయి. వీటిలో ఆటోమేటిక్ ప్లగ్ డోర్లు, మెరుగైన వెంటిలేషన్ సిస్టమ్‌లు, ప్రమాదాల తీవ్రతను తట్టుకునేలా క్రాష్‌వర్తీ కోచ్ డిజైన్‌ను అమర్చనున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం ప్రతి కోచ్‌కు ఇరువైపులా రెండేసి చొప్పున బయో-టాయిలెట్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ కర్మాగారం ద్వారా స్థానికంగా దాదాపు 3 వేల మందికి పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

# నిందితుడిని కఠినంగా శిక్షించాలి

- షాబాద్‌లో ఆరుగురు అమాయకుల హత్య ఘటనపై ప్రజా సంక్షేమ సంఘం తీవ్ర ఆవేదన
- నిందితుడిని అత్యంత కఠినంగా శిక్షించి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి
- ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చొక్కంపేట ఆంజనేయులు




**హైదరాబాద్, నవతరం:** షాబాద్ ప్రాంతంలో ఆరుగురు అమాయకులను దారుణంగా హత్య చేసిన ఘటన సభ్య సమాజాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చొక్కంపేట ఆంజనేయులు తెలిపారు. ఒకే ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని, ఈ ఘటనను ప్రజా సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు ప్రజా సంక్షేమ సంఘం ప్రగాఢ సానుభూతి తెలియజేస్తోందన్నారు. అలాగే వారి కుటుంబాలకు ఈ యొక్క తీవ్ర విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ దారుణ ఘటనకు బాధ్యుడైన రాజ్ కుమార్ అనే నిందితుడిపై చట్టప్రకారం వేగవంతమైన దర్యాప్తు జరిపి, నిష్పాక్షికంగా కేసును విచారించి, అత్యంత కఠినమైన శిక్ష విధించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి ప్రభావాలకు లోనుకాకుండా న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు, కుటుంబ సభ్యుల్లో అర్హులైన వారికి ఉద్యోగం లేదా జీవనోపాధి కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా రాష్ట్రంలో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేసి ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించాలన్నారు. నేరస్తులు ఎంతటి వారైనా చట్టం ముందు అందరూ సమానమే అనే సందేశం సమాజానికి వెళ్లేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తోందన్నారు . బాధిత కుటుంబాలకు పూర్తి న్యాయం జరిగే వరకు ప్రజా సంక్షేమ సంఘం వారి పక్షాన అండగా నిలుస్తుందని చొక్కంపేట ఆంజనేయులు తెలిపారు.

# షాబాద్ ఆరు హత్యల కేసు.. ఉన్మాది రాజ్ కుమార్ ఆత్మహత్య చేసుకున్నాడా..?




**రంగారెడ్డి జిల్లా:** షాబాద్‌ను వణికించిన ఆరుగురి వరుస హత్యల కేసులో నిందితుడు రాజ్‌కుమార్ ఆచూకీపై సస్పెన్స్ ఇంకా వీడలేదు. ఘోర హత్యాకాండకు పాల్పడిన అనంతరం నిందితుడు పరారవగా, అతడిని పట్టుకునేందుకు పోలీసులు దాదాపు 10 ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. హత్యలు చేసిన తర్వాత రాజ్‌కుమార్ తన తండ్రికి ఫోన్ చేసి తాను చనిపోతానని చెప్పినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. అయితే, నందిగామ సమీపంలో అతడి కారును స్వాధీనం చేసుకున్న పోలీసులు, మొబైల్ లొకేషన్ కూడా అక్కడే నిలిచిపోయినట్లు గుర్తించారు. కారును అక్కడే వదిలివేసిన రాజ్‌కుమార్ నందిగామ రైల్వే స్టేషన్ వైపు వెళ్లినట్లు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా నిర్ధారణ అయింది. ప్రస్తుతం రైల్వే స్టేషన్‌లోని సీసీటీవీ దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్న పోలీసులు.. అతడు ఆత్మహత్య చేసుకోలేదని, తప్పించుకోవ డానికి రైలు ఎక్కి పారిపోయాడనే స్పష్టతకు వచ్చారు. గతంలో బాలికను వేధించిన కేసులో పోక్సో చట్టం కింద అరెస్ట్ అయిన రాజ్‌కుమా ర్.. జైలు నుండి విడుదలయ్యాక కక్ష పెంచుకు న్నాడు. శనివారం నేరుగా ఆ బాలిక ఇంటికి వెళ్లి ఆమెతో పాటు ఆమె తల్లి, నానమ్మలను అత్యంత దారుణంగా నరికి చంప ాడు. అంతటితో ఆగకుండా.. భార్య, ఇద్దరు పిల్లలను సైతం దారుణంగా హతమార్చాడు. ఒకేసారి ఆరుగురిని పొట్టనబెట్టుకున్న ఈ దారుణ ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. కాగా, నిందితుడి నుంచి ప్రాణభయం ఉందని బాధితులు అనేకసార్లు మొరపెట్టుకున్నా స్థానిక పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఈ ఘోరం జరిగిందని మృతుల కుటుంబ సభ్యులు, స్థానికులు తీవ్ర ఆందోళనకు దిగారు. బాధితుల ఫిర్యాదులపై అలసత్వం వహించినందుకు గానూ షాబాద్ ఎస్సై రమేశ్‌ను ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి తక్షణమే సస్పెండ్ చేస్తూ శనివారం ఆదేశాలు జారీ చేశారు. నిందితుడు రాజ్‌కుమార్ గత ఏడాది కాలంగా సదరు మైనర్ బాలికను తీవ్రంగా వేధిస్తుండటంతో.. వారి కుటుంబం తమ రక్షణ కోసం ఇంటి ముందు సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేసుకుంది. మే 16న బాలిక తల్లి ఫిర్యాదుతో పోక్సో కేసు నమోదు కాగా.. నిందితుడు అజ్ఞాతంలోకి వెళ్లాడు. జూన్ 12న ముందస్తు బెయిల్ వచ్చే వరకు పోలీసులు అతడిని పట్టించుకోలేదని ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల జైలు నుండి వచ్చాక 'మీ అంతు చూస్తా' అని రాజ్‌కుమార్ బెదిరించగా.. ఆ విషయాన్ని కేసు దర్యాప్తు అధికారి అయిన ఎస్సై రమేశ్ దృష్టికి తీసుకెళ్లినా.. అతడే భయపడుతున్నాడు.. మీరేం కంగారు పడొద్దు అని తేలిగ్గా తీసిపడేశారని బాధితులు కన్నీరు మున్నీరవుతున్నారు. పోలీసుల ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం కారణంగానే ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురితో పాటు నిందితుడి కుటుంబం కూడా బలవ్వాల్సి వచ్చిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజావాణి రద్దు



**భద్రాచలం, నవతరం :** తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మరియు ఇరిగేషన్ మరియు సివిల్ సప్లై శాఖ మాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి భద్రాచలం డివిజన్లో పర్యటిస్తున్న ందున భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరగవలసిన ప్రజావాణి రద్దు పరచడమైనదని సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు ఎవరు సబ్ కలెక్టర్ కార్యాలయానికి దరఖాస్తులు ఇవ్వడానికి రాకూడదని ఆయన అన్నారు.

# సిరిసిల్లలో జానకమ్మ బాల్యం - మానేరు వాగులో ఆటలు, పాటలు





**రాజన్న సిరిసిల్ల జిల్లా :** వాసులు గర్వంగా చెప్పుకొనేలా ఎస్ జానకి బాల్యం సిరిసిల్లతో ముడి పడి ఉంది. ఆమె చిన్నతనంలో 6 ఏళ్ల పాటు పట్టణంలో ఉన్నారు. జానకి తండ్రి శ్రీరామ మూర్తి తెలుగు ఉపాధ్యాయుడిగా, ఆయుర్వేద వైద్యుడిగా సేవలందించారు. ఆ సమయంలో వారు వేంకటేశ్వర ఆలయం సమీపంలో తిమ్మయ్యగారి బంగ్లాలో అద్దెకు ఉండేవారు. అక్కడ ఉన్నన్ని రోజులు స్థానిక నేత కుటుంబాలతో సన్నిహితంగా మెలిగేవారు. చుట్టు పక్కల వారితో కలిసి మానేరు వాగులో పాటలు పాడుతూ, ఆటలు ఆడుకున్న సందర్భాలను జానకి పలుమార్లు, పలు వేదికలపై గుర్తు చేసుకున్నారు. అంతేకాదు వేములవాడకు ఎడ్ల బండిపై వెళ్లి సినిమాలు చూసివచ్చినట్లు చెప్పేవారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలోనూ పలు సందర్భాల్లో పాటలు పాడినట్లు తెలిపారు. సినీ రంగంలో విశేష గుర్తింపు పొందిన తర్వాత కూడా ఆమె వేములవాడను సందర్శించారు. స్వ స్థలం ఏపీ : ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా పల్లపట్లలో 1938 ఏప్రిల్ 23న జానకి జన్మించారు. ఆమె కుటుంబానికి సంగీత నేపథ్యం లేదు. కేవలం ఆసక్తితోనే తన చిన్నాన్న సూచనతో సంగీత పాఠాలు నేర్చుకున్నారు జానకి. 19 ఏళ్ల వయసులో తమిళ చిత్రం 'విధియిన్ విలయట్టు' చిత్రంలో టి.చలపతిరావు సంగీతంలో గాయనిగా రంగ ప్రవేశం చేశారు. 2017లో ఇకపై పాటలు పాడబోనని అధికారికంగా ప్రకటించే నాటికి మొత్తం 48 వేల గీతాలను పాడారు. భారతీయ భాషలే కాకుండా జపనీస్, జర్మన్, ఆంగ్ల, ఫ్రెంచ్, సింహళ భాషల్లోనూ పాటలు పాడిన ఘనత జానకికే సొంతం. అవార్డులు రావడానికి కారణం ఆయనే : జానకి పాటలంటే ఆమె భర్త వి.రామ్‌ప్రసాద్‌కు అంతులేని విశ్వాసం. 1956లో జానకితో వివాహానికి ముందే ఏవీఎం స్టూడియోకు వస్తూ వెళ్తుండే రామ్‌ప్రసాద్, జానకిపై తొలి చూపులోనే మనసు పారేసుకున్నారట. తన తండ్రితో చెప్పి జానకికి ఏవీఎం స్టూడియోలో మంచి అవకాశాలు దక్కేలా చేసిన రామ్‌ప్రసాద్, ఆపై ఆమె సినీ ప్రయాణానికి ఓ చుక్కానిలా మారారు. జానకి పాడే ప్రతి పాటను దగ్గరుండి పరిశీలించే వారు. స్టూడియోల్లోనూ వెంటే ఉంటూ సలహాలిచ్చేవారు. నేను ప్రస్తుతం ఇన్నేసి అవార్డులు పొందానంటే అందుకు రాము చూపిన శ్రద్ధే కారణమని తన భర్త గురించి జానకి చెప్పేవారు. పాటల్లో మిమిక్రీ చేసిన ఘనత జానకికే సొంతం. పసిబాలుడు మొదలుకుని మధ్య వయసు, పండు ముసలి గొంతుకలను కూడా తన స్వరంతో పలికించగలిగిన జానకి దక్షిణ భారత గానకోకిలగా ఖ్యాతి గడించారు. నైటింగేల్ ఆఫ్ సౌత్ సినిమా : 2013లో తనకొచ్చిన వార్తలో నిలిచారు. ఈ అవార్డుల్లో దక్షిణ భారత భారతీయ చిత్ర పరిశ్రమ 'నైటింగేల్ ఆఫ్ సౌత్ సినిమా 'అని పిలిచినా జానకి అన్ని అంటే పద్మభూషణ్ అవార్డు వచ్చిన నాడే 'నేను పద్మభూషణ్' ఏంటని భారత ప్రభుత్వాన్ని నేరుగా ప్రశ్నించారు. బహుశా ఉత్తర భారతదేశంలో పుట్టి ఉంటే ఎప్పుడో భారతరత్న అయి ఉండేదానినంటూ తన ప్రతిభపై అంతులేని విశ్వాసాన్ని ప్రదర్శించారు.

# ప్రాజెక్టులపై చిత్తశుద్ధి ఉంటే చర్చకు సిద్ధమా



**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టు పై ముఖ్య మంత్రి, మంత్రులు అవగాహన లేకుండా మూ ర్ఖంగా మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ నాయ కుడు, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆరోపిం చారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కన్నెపల్లి పంపు( హౌస్ నుంచి నీళు వదిలితే రాష్ట్రాన్ని కరువు బారి నుంచి కాపాడుకోవచ్చని హితవు పలికారు. ప్రాజెక్టులపై, రైతులపై చిత్తశుద్ధి ఉంటే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. గంధమళ్ళ, బస్వాపూర్ నుంచి మొదలుపెట్టి కొండపోచమ్మ, మల్లన్న సాగర్, అప్పర్ మానేర్, మిడ్ మానేర్, అన్నపూర్ణ, రంగనాయక్ సాగర్, సుందిళ్ల, ఎస్సారెస్పీ, అన్నారం బ్యారేజీ నీళ్లు మొత్తం తీసుకుపోయి గోదావరిలో ఒక్కదగ్గర పోసినా కూడా భద్రాచలానికి ఏమీ కాదని పేర్కొన్నారు. నీటిని స్టోరేజీ చేస్తే భద్రాచలం మునిగిపోతుం దని చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వాదనలను తిప్పికొట్టారు. ఇప్పటికైనా జ్ఞానం తెచ్చుకొని వెంటనే కన్నెపల్లి పంప్ హౌస్ ప్రారంభించాలని సూచించారు. సూపర్ ఎల్ నినో ప్రభావంతో రానున్న రెండు సంవత్సరాల వరకు తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఎదురయ్యే అవకాశముండడంతో రిటైర్డ్ ఇం జనీర్లు కన్నెపల్లి పంపు హౌజ్ నుంచి నీళ్లు విడు దల చేయవచ్చని సలహాలిస్తే వారిని జైలులో వేస్తానని అనడం శోచనీయమని పేర్కొన్నారు.

# యాదగిరిగుట్టలో భక్తుల కోలాహలం.



**యాదగిరిగుట్ట, జూలై12 :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో భక్తుల కోలాహలం నెలకొన్నది. ఆదివారం సెలవు దినంతోపాటు వరుస సెలవులు రావడంతో స్వామివారిని దర్శించుకు నేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ధర్మ దర్శనానికి మూడు గంటల సమయం పడుతుందని భక్తులు తెలిపారు. స్వామివారి నిత్యపూజలు కొనసాగుతున్నాయి. స్వామి వారి కల్యాణ ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కొండపైకి వాహనాలు అధిక సంఖ్యలో రావడంతో కొండ కిందే వాహనాలను నిలిపివేశారు.

# సీఎం వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ మహాధర్నా



**కోదాడ :** రాష్ట్రంలో అత్యున్నత సీఎం పదవుల్లో ఉండి జుగుప్సకర వ్యాఖ్యలు చేస్తున్న రేవంత్ రెడ్డి ని తక్షణమే బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఆదివారం కోదాడ బస్టాండ్ ఎదుట ప్రధాన రహదారిపై మహాధర్నా నిర్వహించారు. రేవంత్ హటావో.. తెలంగాణ బచావో అంటూ నినాదాలు చేశా రుఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్ల య్య యాదవ్ మాట్లాడుతూ 14 సంవత్సరాలు అలుపెరగని పోరాటం చేసి సబ్బండ వర్గాలను ఏకం చేసి రాష్ట్రాన్ని సాధించిన మహానేత కేసీఆర్ ను, ఉద్యమ నేతలు హరీష్ రావు, కేటీఆర్‌ను దుర్భాషలాడిన రేవంత్ రెడ్డి నాలుక కోసి కారం పెడితేనే పాప పరిహారం అవుతు దని స్పష్టం చేశారు. రాష్ట్రం అన్ని రంగాలలో అధోగతిపాలై కుక్కలు చింపిన విస్తరిలా తయారైందని అన్నారు. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ఇదేమిటని ప్రశ్నించిన ప్రతి వర్గాన్ని వీధి రౌడీలా బెదిరి స్తున్నారని విమర్శించారు. వర్షాభావంతో సాగు నీరు అందనీ పరిస్థితిలో అన్నదాతలు గగ్గోలు పెడుతుంటే కాళేశ్వరంలో నీరు ఉన్నా అందిం చని సైకో ముఖ్యమంత్రని విమర్శించారు. కరువు నేపథ్యంలో కాళేశ్వరం నుంచి సాగునీరు విడుదల చేయవచ్చని విశ్రాంత ఇంజనీర్ల సంఘం బాధ్యులు స్పష్టం చేస్తే వారిని బొక్కలో వేయాలని, థర్డ్ డిగ్రీ ట్రీట్మెంట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి మతిభ్రమించి మాట్లాడుతున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో పోలీసుల ఇష్ట రాజ్యం నడుస్తుందని, శాంతిభద్రతలు కరువయ్యాయని ఆరోపించారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ సాగునీరు అందించి కోటి ఎకరాలను సస్యశ్యామలం చేస్తే, నేడు రైతుల ద్రోహి రేవంత్ రెడ్డి నీటిని సముద్రం పాలు చేస్తున్నారని మండిపడ్డారు. అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఉద్యమ నేత కేసిఆర్ కు క్షమాపణ చెప్పకపోతే తెలంగాణ, ఆంధ్ర సరిహద్దు కోదాడ నుంచే ఉద్యమాన్ని షురూచేస్తామన్నా రు. ఈ ధర్నాలో మండల పట్టణ బాధ్యులు రమేష్, అజయ్ కుమార్, ప్రదీప్, శివాజీ, రామాచారి తాళ్లూరు శ్రీను, నర్సిరెడ్డి, ఆంజనేయులు, శీల సైదులు, ఏలూరు వెంకటేశ్వర్లు, యుగంధర్ రెడ్డి, అప్పారావు, ఎస్.కె నయీమ్, చీమ నరేష్, తుమ్మలపల్లి భాస్కర్, కరీముల్లా బాబా, అబ్బు ఉపేందర్ గౌడ్, చలిగంటి వెంకట్, భాగ్యమ్మ,బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజధాని అమరావతిపై గొడ్డలి పార్టీ విష ప్రచారం చేస్తోంది



**అమరావతి:** రాజధాని అమరావతి అభివృద్ధిని అడ్డుకునేందుకు వైసీపీ (గొడ్డలి పార్టీ) ఇప్పటికీ కుట్రలు కొనసాగిస్తోందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు ఆరోపించారు. రాజధాని అభివృద్ధికి 99.5 శాతం మంది రైతులు భూములు స్వచ్ఛందంగా ఇచ్చారని, భూములు ఇవ్వని అరశాతం మంది రైతులను అడ్డం పెట్టుకుని అమరావతిపై విష ప్రచారం చేస్తోందని విమర్శించారు. ఈ సందర్భంగా సీఆర్డీఏ సీడ్ యాక్సెస్ రోడ్ నిర్మాణం, భూసేకరణ వంటి అంశాలపై మీడియా సమావేశంలో నక్కా ఆనంద బాబు పలు వాస్తవాలను తెలియజేశారు. ఈ సందర్భంగా నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ.. సీఆర్డీఏ చేపట్టిన ఈ-3 సీడ్ యాక్సెస్ రోడ్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ పూర్తిగా నిబంధనల ప్రకారమే జరిగిందని స్పష్టం చేశారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేయాలనే ఉద్దేశంతోనే వైసీపీ వ్యవహరిస్తోందని ఆనంద బాబు పేర్కొన్నారు. 2014 నుంచి 2019 వరకు అమరావతి అభివృద్ధిని అడ్డుకునేందుకు తప్పుడు ఆరోపణలు, ఫిర్యాదులు చేసిన గొడ్డలి పార్టీ.. 2019 నుంచి 2024 వరకు మూడు రాజధానుల పేరుతో రాజధానిని పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆగ్రహించారు. రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్పడంతో ఆ పార్టీ 11 అసెంబ్లీ స్థానాలకు పరిమితమైందని, కూటమి ప్రభుత్వం అమరావతే రాష్ట్ర రాజధాని అని పార్లమెంటులో స్పష్టం చేసినా వైసీపీ వైఖరిలో మార్పు రాలేదని అన్నారు.

# రూ.790 కోట్లతో మడకశిర బ్రాంచ్ కెనాల్ విస్తరణ పనులకు శ్రీకారం

**సత్యసాయి జిల్లా:** హిందూపురం, పెనుగొండ, మడకశిర నియోజకవర్గాల రైతులకు ఎంతో కీలకమైన మడకశిర బ్రాంచ్ కెనాల్ విస్తరణ పనులకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణతో కలిసి శంకుస్థాపన చేశారు. రూ.790 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ పనులు పూర్తయితే ఈ ప్రాంత రైతులకు సాగునీటి సమస్యలు గణనీయంగా తగ్గనున్నాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. మడకశిర బ్రాంచ్ కెనాల్ హిందూపురం, పెనుగొండ, మడకశిర నియోజకవర్గాల రైతులకు వరప్రదాయినిగా మారనుందని చెప్పారు. ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రత్యేక కృషి వల్లే ఈ ప్రాజెక్టుకు నిధులు మంజూరై, నేడు పనులు ప్రారంభించే అవకాశం కలిగిందని పేర్కొన్నారు. రాయలసీమ అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. 2014--19 మధ్య తమ ప్రభుత్వం రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.12 వేల కోట్లు ఖర్చు చేసిందని గుర్తుచేశారు. అయితే గత వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే కేటాయించి రాయలసీమకు అన్యాయం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే రాష్ట్రవ్యాప్తం గా సాగునీటి రంగంలో రూ.25 వేల కోట్లు ఖర్చు చేశామని, అందులో రాయలసీమకే రూ.12,900 కోట్లు, అంటే మొత్తం వ్యయంలో 51 శాతం నిధులు కేటాయించినట్లు వెల్లడిం చారు. హంద్రీ--నీవా కాలువ పనులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించిన మం త్రి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.3,800 కోట్లు వెచ్చించి 728 కిలోమీటర్ల దూరంలోని కుప్పం వరకు కృష్ణా జలాలను తీసుకెళ్లిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు. కృష్ణా జలాలను తీసుకెళ్లిన ఘనత తమ ప్రభు రాయలసీమను అభివృద్ధి పథంలో నడిపించేందుకు గతంలో ఎన్టీఆర్, ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.



# విశాఖలో భూప్రకంపనలు రిక్టర్ స్కేల్‌పై 4.5 తీవ్రత నమోదు




**విశాఖ:** ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో (ఆదివారం) తెల్లవారుజామున 4.5 తీవ్రతతో భూకంపం సంభవించింది. నగరంలోని పలు ప్రాంతాల్లో భూమి కంపించడంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. కాకినాడకు 225 కి.మీ దూరంలో బంగాళాఖాతంలో 10 కి.మీ లోతులో భూకంప కేంద్రాన్ని అధికారులు గుర్తించారు. సాగర నగరం విశాఖలో ఒక్కసారిగా అలజడి, ఈ తెల్లవారుజామున జనం బయటకు పరుగులు తీశారు. భూ ప్రకంపనలు వణుకు పుట్టించాయి. ఇంట్లో అప్పుడప్పుడే నిద్ర నుంచి లేస్తున్న వారు కొందరు, వాకింగ్ కోసం బయటకు వెళ్లిన వారు మరి కొంతమంది భయభ్రాంతులకు గురయ్యారు. రాష్ట్ర తీరప్రాంతంలో ఈ తెల్లవారుజామున భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. బంగాళాఖాతంలో భూకంపం కారణంగా విశాఖ నగరంతో పాటు పరిసర ప్రాంతాల్లో భూమి కొన్ని సెకన్ల పాటు కంపించింది. భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 4.5గా నమోదైంది. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ నివేదిక ప్రకారం, ఈ తెల్లవారుజామున 5 గంటల 6 గంటల సమయంలో బంగాళాఖాతంలో భూకంపం సంభవించింది. కాకినాడకు తూర్పు దిక్కున సుమారు 225 కిలోమీటర్ల దూరంలో, సముద్ర గర్భంలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు శాస్త్రవేత్తలు నిర్ధారించారు. భూకంప ప్రభావంతో విశాఖలోని , అప్పుఘర్, పెద్దవాల్తేరు, గాజువార, ఆరిలోవ, మంగళపాలెం సహా పలు ప్రాంతాల్లో సూమారు 7 సెకన్ల పాటు భూమి స్వల్పంగా కంపించింది. అయితే భూ ప్రకంపనలతో ఎక్కడా ఎలాంటి నష్టం సంభవించలేదు. దీంతో పీల్చుకున్నారు. బంగాళాఖాతంలో భూకంపం - విశాఖ, కాకినాడ తీర ప్రాంతాల్లో ప్రకంపనలు తెల్లవారుజామున 5:06 గంటల సమయంలో సుమారు 7 సెకన్ల పాటు కంపించిన భూమిరిక్టర్ స్కేలుపై 4.5 తీవ్రతగా నమదు చేసిన నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీకా కినాడకు తూర్పున 225 కిలోమీటర్ల దూరంలో, 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం గుర్తింపువిశాఖలోని అప్పుఘర్, పెదవాల్తేరు, గాజువాక, ఆరిలోవ, మంగళపాలెం ప్రాంతాల్లో ప్రకంపనలుభూకంపం రాకకు కారణం ఇదే : మనం నివసిస్తున్న భూమి మూడు పొరలుగా ఉంటుంది. పై పొరను భూ పటలం (), లోపలి పొర భూ కేంద్రం , ఈ రెమనం నివసిస్తున్న భూమి మూడు పొరలుగా ఒడింటి మధ్య పొరను భూ ప్రావారం () అంటారు. భూ పటలం మనకు కనిపించే భూమి పై పొర. ఇది ఇది రాళ్లు, నేలలతో కూడి ఉంటుంది. భూ ప్రావారం వేడి, దట్టమైన రాతితో కూడి ఉంటుంది. ఇది ఎక్కువ మందంగా ఉంటుంది. ఇక భూ కేంద్రం ఇది ఇనుము, నికెల్ లోహాలతో ఉంటుంది. భూ పటలంలోని టెక్టోనిక్ ప్లేట్లు నిరంతరం కదులుతూ ఒకదానితో ఒకటి ఢీకొంటాయి. అలా ఢీకొట్టడం వల్ల విడుదలైన శక్తి ఉపరితలంపై ప్రకంపనలు సృష్టిస్తుంది. భూకంపాల రాకకు ఇదే కారణం.

# బీసీ విద్యార్థుల విద్యకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది



**వత్సవాయి/ఎన్టీఆర్ జిల్లా, జులై 12 :** బీసీ విద్యార్థుల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని ఏపీ మంత్రి సవిత వ్యాఖ్యానించారు. సన్నబియ్యంతో రుచికరమైన భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. డైట్ ఛార్జీల బిల్లులు 10 శాతం పెంచబోతున్నామని తెలిపారు. బీసీ బిడ్డలకు రుచికరమైన, కడుపు నిండేలా భోజనం అందిస్తున్నామని చెప్పుకొచ్చారు. బీసీ విద్యార్థులు అత్యున్నత స్థానాల్లో నిలవాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని ఉద్ఘాటించారు. (ఆదివారం) వత్సవాయి మండల కేంద్రంలో మంత్రి సవిత పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వత్సవాయి ఎంజేపీ గురుకుల పాఠశాలలో పీ-4 విధానంలో రూ.75 లక్షలతో నిర్మించిన డైనింగ్ హాల్, డార్మెటరీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజగోపాల్, మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాటాడారు. సీఎం చంద్రబాబు ఆశయాన్ని కొనసాగిస్తూ. పీ 4 విధానంలో వత్సవాయి ఎంజేపీ స్కూల్‌ను అభివృద్ధి చేసిన ఎన్ఆర్ఐ చిరుమామిళ్ల రాంబాబు దంపతులను అభి మంది దాతలకు స్ఫూర్తిగా నిలిచారని ప్రశంసింారు. దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావుది అని తెలిపారు.

# ఇంద్రకీలాద్రిపై పోటెత్తిన భక్త జనం



**విజయవాడ, జులై 12 :** ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు (ఆదివారం) భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. సెలవు నేపథ్యంలో ఉదయం 9 గంటల నుంచే ఆలయానికి భక్తుల రద్దీ క్రమంగా పెరిగింది. భక్తులు భారీగా తరలి రావడంతో, సాధారణ భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించేందుకు అధికారులు ఉదయం 10:30 గంటల నుంచి అంతరాలయ దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేశారు. అలాగే ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అన్నిరకాల వీఐపీ దర్శనాలను పూర్తిగా రద్దు చేశారు. దీని వల్ల క్యూ లైన్లలోని సామాన్య భక్తులు అమ్మ వారిని అత్యంత వేగంగా, సులభంగా దర్శిం చుకున్నారు. నూతన నీటి సరఫరా విధానానికి భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సరికొత్త నీటి సరఫరా విధానాన్ని ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. క్యూ లైన్లలోని భక్తుల వద్దకే నేరుగా సరికొత్త మొబైల్ వాటర్ క్యాన్ల (సంచార నీటి డబ్బాల) ద్వారా చల్లని తాగునీటిని ఆలయ సిబ్బంది అందజేశారు. అలాగే, ఆలయ పరిసరాల్లో నిరంతరాయంగా ఉచిత ప్రసాదం, అన్నదానం విరివిగా పంపిణీ చేశారు.

# విజయవాడలో భారీ అగ్నిప్రమాదం - కాలి బూడిదైన 7 ప్రైవేటు బస్సులు

**విజయవాడ:** నగరంలోని ఆటోనగర్ ప్రాంతంలో ఆదివారం మధ్యాహ్నం భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఓ మెకానిక్ షెడ్డులో ఆకస్మికంగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమా దంలో ఏకంగా ఏడు ప్రైవేటు బస్సులు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. దట్టమైన పొగలు కమ్ముకోవడంతో స్థానికులు తీవ్ర భయాం దోళనలకు గురయ్యారు. భారీ ఎత్తున ఆస్తి నష్టం వాటిల్లింది. వెల్డింగ్ చేస్తుండగా ఎగిరిపడి న నిప్పురవ్వలు : ఆటోనగర్‌లోని ఓ మెకానిక్ షెడ్డుకు మరమ్మతుల కోసం పలు బస్సులను తీసుకువచ్చారు. అక్కడ ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన చాలా బస్సులను పార్కింగ్ చేసి ఉంచారు. ఆదివారం ఓ బస్సుకు మెకానిక్ వెల్డింగ్ పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలోనే ప్రమాదవశాత్తు నిప్పురవ్వలు ఎగిరిపడి మంటలు చెలరేగాయి. పక్క బస్సులకు వ్యాపించిన మంటలు : మొదట ఒక బస్సులో మొదలైన మంటలు వెంటనే పక్కనున్న బస్సులకు వ్యాపించాయి. ఉదయం 11.20 గంటల సమయంలో ఒక్కసారిగా దట్టమైన పొగలు వ్యాపించాయి. ఆ ప్రాంతమంతా నల్లటి పొగతో నిండిపోయింది. పక్కనే మరికొన్ని బస్సులు పార్కింగ్ చేసి ఉండటంతో మంటలు మరింత వేగంగా వ్యాపించాయి. ఇది గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమయ్యారు. అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. సాహసం చేసిన స్థానికులు : ప్రమాద సమయంలో షెడ్డు నిండా బస్సులు ఉన్నాయి. అవి ఏవీ కూడా స్టార్టింగ్ కండిషన్‌లో లేవు. మంటలు మరింతగా వ్యాపించకుండా స్థానికులు సాహసం చేశారు. క్రేన్ల సహాయంతో బస్సులను పక్కకు లాగే ప్రయత్నం చేశారు. తమ ప్రాణాలకు తెగించి సుమారు 10 బస్సుల వరకు సురక్షితంగా బయటకు తీశారు. దీంతో మరింత భారీ నష్టం తప్పింది. రంగంలోకి అగ్నిమాపక సిబ్బంది : సమాచారం అందుకున్న వెంటనే ఆటోనగర్, గవర్నర్ పేట, కొత్తపేట ప్రాంతాల నుంచి అగ్నిమాపక సిబ్బంది హుటాహు టిన ఘటనా స్థలానికి చేరుకున్నా రు. ఫైరింజన్లతో మంటలను ఆర్పేందుకు తీవ్రంగా శ్రమించారు. బస్సుల్లో ఫైబర్, రబ్బరు టైర్లు ఎక్కువగా ఉండటంతో మంటలు పదే పదే చెలరేగాయి. సిబ్బంది శ్రమించి ఎట్టకేలకు మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో మొత్తం ఏడు ప్రైవేటు బస్సులు కాలి బూడిదయ్యాయి. లక్షల్లో ఆస్తి నష్టం వాటిల్లింది. అయితే, అదృష్టవశాత్తూ ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు వెల్లడించారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఆరా తీస్తున్నారు. "ఉదయం 11.20 సమయంలో దట్టమైన పొగలు వచ్చాయి. అప్పటికే షెడ్డు నిండా బస్సులు ఉన్నాయి. వెంటనే అప్రమత్తమై క్రేన్ సహాయంతో మేం ఎంతవరకు చేయగలమో అంతవరకు ప్రయత్నించాం. బస్సులేవీ స్టార్టింగ్ కండిషన్‌లో లేవు. అయినా సరే కనీసం 10 బస్సుల వరకు మంటలు అంటుకోకుండా సేవ్ చేశాం."-స్థానికులు" సమాచారం అందిన వెంటనే విజయవాడ, కొత్తపేట నుంచి 4 ఫైరింజన్లను ఘటనా స్థలానికి రప్పించాం. ఇక్కడ చాలా బస్సులు పార్కింగ్ చేసి ఉన్నాయి. బస్సుల్లో ఫైబర్, టైర్ రబ్బర్ ఎక్కువగా ఉండటంతో మంటలు మళ్లీ మళ్లీ ఎగసిపడ్డాయి. సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చాం.



# ఏపీలో బుల్లెట్ రైలు - అమరావతి హైదరాబాద్ కేవలం 70 నిమిషాలే



**అమరావతి:** బుల్లెట్ రైలులో హైదరాబాద్ నుంచి అమరావతికి 70 నిమిషాల్లోనే చేరుకోవచ్చని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. బెంగళూరుకు 2.35 గంటలు, పుణెకు 123 నిమిషాలు, చెన్నైకు 3 గంటల్లో చేరుకోవచన్నారు. దేశీయంగా సాంకేతిక రంగం సరికొత్త ఆవిష్కరణలతో దూసుకుపోతోందని, వికసిత భారత్-2047 స్వప్నాన్ని సాకారం చేయడంలో హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తోందని కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఐటీ, సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ తయారీ, రైల్వే రంగాలు విప్లవాత్మక పురోగతి సాధిస్తున్నాయని పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్‌లో 'వికసిత్ భారత్-2047- సాంకేతికత పాత్ర' అంశంపై ఐటీ పరిశ్రమ వర్గాలతో మంత్రులు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అశ్విని వైష్ణవ్ మాట్లాడారు. 'ముంబయి-అహ్మదాబాద్ మధ్య మొదటి బుల్లెట్ రైలు ప్రాజెక్టు నిర్మాణం అత్యంత వేగంగా సాగుతోంది. ప్రధాని మోదీ దేశవ్యాప్తంగా మరో 7 బుల్లెట్ రైలు కారిడార్లను మంజూరు చేశారు. ఇందులో 3 హైదరాబాద్ దక్కించుకుంది. హైదరాబాద్ నుంచి బెంగళూరు, చెన్నై, పుణె నగరాలకు బుల్లెట్ రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. హైదరాబాద్ నుంచి అమరావతికి 70 నిమిషాలు, బెంగళూరుకు 2.35 గంటలు, పుణెకు 123 నిమిషాలు, చెన్నైకు 3 గంటల్లోనే చేరుకోవచ్చు. యూపీఏ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రైల్వే బడ్జెట్‌లో రూ.880 కోట్లు దక్కాయి' అని వివరించారు. అమరావతి మీదుగానే హైస్పీడ్ రైల్ కారిడార్ : బుల్లెట్ రైళ్లు పరుగులు పెట్టేందుకు నిర్మించనున్న హైదరాబాద్-అమరావతి-చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్ రాజధాని అమరావతి మీదుగానే వెళ్లనుంది. అమరావతికి కొంత దూరంలో రావెల వద్ద అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించనుండగా దానికి అనుకొని హైస్పీడ్ రైల్ కారిడార్ ఎలైన్‌మెంట్ ఉండాలని కొంతకాలం క్రితం సీఎం చంద్రబాబు సూచించారు. ఈ మేరకు ఫైనల్ లొకేషన్ సర్వే, డీపీఆర్ తయారీకి నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ సిద్ధమైంది. అయితే విమానాశ్రయానికి అనుకొని ఎలైన్‌మెంట్ ఖరారు చేస్తే ఆ కారిడార్ రాజధాని నగరానికి, విజయవాడకు దూరమైపోతుంది. విమానాశ్రయం సమీపం నుంచి గుంటూరు వైపు వెళ్లాల్సి ఉంటుందని గుర్తించారు. దీంతో రాజధాని నగరానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశంతో మొదట నిర్దేశించినట్లు అమరావతి మీదుగానే కారిడార్ వెళ్లేలా ఫైనల్ లొకేషన్ సర్వే, డీపీఆర్ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సూచించింది. 760.09 కిలోమీటర్లు, 18 స్టేషన్లు : హైదరాబాద్-అమరావతి-చెన్నై కారిడార్ తెలంగాణ, ఏపీ, తమిళనాడుల్లో కలిపి మొత్తం 760.09 కిలోమీటర్లు ఉంటుంది. 18 స్టేషన్లు నిర్మిస్తారు. తెలంగాణలో 180.32 కిలోమీటర్లు కాగా, హైదరాబాద్, శంషాబాద్, భారత్ సిటీ, డ్రైపోర్ట్, హాలియా, వాడపల్లి వద్ద స్టేషన్లు నిర్మిస్తారు. ఏపీలో 518.54 కిలోమీటర్ల కారిడార్ ఉంటుంది. ఇందులో దాచేపల్లి మొదటి స్టేషన్ అవుతుంది. ఆ తర్వాత అమరావతి, గుంటూరు, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, తిరుపతి స్టేషన్లు నిర్మిస్తారు.

# వైసీపీ అధికార ప్రతినిధి నాగార్జున అరెస్టు.



**గుంటూరు:** వైసీపీ అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. గుంటూరులోని ఆయన నివాసానికి వెళ్లిన పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ పోలీసులం అని కుటుంబసభ్యులకు చెప్పారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే నాగార్జున యాదవ్‌ను పోలీసులు తీసుకెళ్లారు. దీనిపై అడగ్గా.. నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇస్తామని పోలీసులు తెలిపారు. కాగా, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే నాగార్జున యాదవ్‌ను అరెస్టు చేశారని కుటుంబసభ్యులు ఆందోళన చేపట్టారు. ఇటీవల ఓ లైవ్ డిబేట్‌లో నాగార్జున యాదవ్ సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి ఒక జొమాటో డెలివరీ బాయ్ అని ఎద్దేవా చేశారు. ఆయనకు ఒక ప్రభుత్వ జీవో చదవడం కూడా రాదని.. కనీసం ఎమ్మెల్యేగా కూడా పనికిరాడని విమర్శించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలోనే నాగార్జున యాదవ్‌ను అరెస్టు చేసి ఉంటారని తెలుస్తోంది.

# వియత్నాం బోటు ప్రమాదం.. మృతుల వివరాలు వెల్లడించిన భారత ఎంబసీ

**వియత్నాం :** వియత్నాం బోటు ప్రమాదంలో మొత్తం 15 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఇద్దరు మహిళలు, 13 మంది పురుషులు ఉన్నారు. లావా మొబైల్ తయారీ సంస్థ భారత్‌లోని తన డీలర్లను బిజినెస్ ట్రిప్ కోసం వియత్నాం తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. మృతుల్లో అత్యధికంగా 10 మంది తమిళనాడు రాష్ట్రానికి చెందినవారే కావడం బాధాకరం. ముగ్గురు ఆంధ్రప్రదేశ్, ఇద్దరు కేరళకు చెందిన వారిగా గుర్తించారు. ఈ మేరకు వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం మృతుల వివరాలను వెల్లడించింది. ఈ ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. తమిళనాడుకు చెందిన బాధితులకు అన్ని విధాలుగా సహాయం అందేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. భారత్ నుంచి మొత్తం 250 మంది వెళ్లగా.. దక్షిణాదిలో ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటకల నుంచి 110 మంది ఉన్నారుమృతుల వివరాలుఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముడియం శ్రీధర్ (కడప), గెల్లి జయలక్ష్మి (మచిలీపట్నం),





నల్లపేట రవితేజ (హిందూపురం), తమిళనాడుకు చెందిన సెంథిల్ కుమార్, మురుగన్ ప్రభు, శ్రీధర్ సుందరరాజన్, షేక్ అబ్దుల్లా, బాలాజీ నటేషన్, వినయ్ కుమార్, రవిశంకర్ సుకుమారన్, సంతోష్ కుమార్, బాబు కుప్పుస్వామి, అలగురాజన్.. కేరళకు చెందిన అవికోట్ చేర్యన్, లోవెని.వియత్నాం విషాదంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీలు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపిన ప్రధాని.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం, కాన్సులేట్‌లు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నాయని, స్థానిక అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాయని మోదీ వివరించారుప్రముఖ పర్యాటక కేంద్రం 'ఫు క్వాక్' ద్వీపం వద్ద భారతీయ టూరిస్ట్‌లు ప్రయాణిస్తున్న పడవ బోల్తాపడింది. దీంతో అందులోని 32 మంది టూరిస్ట్‌లు, నలుగురు సిబ్బంది సహా 36 మంది సముద్రంలో పడిపోయారు. వెంటనే రెస్క్యూ సిబ్బంది రంగంలోకి దిగి రక్షించే ప్రయత్నం చేశారు. అయితే, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. వీరిలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. కానీ, మరో 21 మంది సురక్షించగలిగారు. వీరిని ఆసుపత్రికి తరలించగా. పలువురు పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో చికిత్స కొనసాగుతోంది. మచిలీపట్నానికి చెందిన జయశ్రీ భర్త కిషోర్ పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది.లావా మొబైల్ ఫోన్ల మొత్తం 250 మందిని ఇండియా నుంచి తీసుకెళ్లగా.. వీరిలో 35 మంది ఆంధ్రప్రదేశ్, 40 మంది తెలంగాణకు చెందినవారు ఉన్నారు. హోన్ మే రేట్ నుంచి అన్ థోయ్‌కు స్పీడ్ బోటులో వెళ్తుండగా విషాదం చోటుచేసుకుంది. తీరానికి 400 మీటర్ల దూరంలోనే బోటు బోల్తా పడినట్టు స్థానిక మీడియా నివేదించింది.

# చేతబడి చేసి వేధించినట్లు కోడలు ఆరోపణ.



**ముంబై:** తనపై చేతబడి చేశారని, శారీరకంగ, మానసికంగా వేధించడంతోపాటు బలవంతంగా ఆవు మూత్రం తాగించినట్లు ఒక మహిళ ఆరోపించింది. పోలీసులకు ఆమె ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో మాజీ ఎంపీ, ఆయన కుమారుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. (రావఖు ఖదీ శ్రీమఖనవతీ) మహారాష్ట్రలోని థానేలో ఈ సంఘటన జరిగింది. ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ) నేత, మాజీ ఎంపీ వినాయక్ రౌత్, కోడలు గిరిజ పలు ఆరోపణలు చేశారు. మామ, భర్త తనను శారీరకంగా, మానసికంగా హింసించారని, తనతో బలవంతంగా గోమూత్రం తాగించారని ఆమె ఆరోపించింది. అంతేగాక తనపై చేతబడి చేశారని, ఫిరోజ్ బాబా, ఖాజీ బాబా అనే ఇద్దరు క్షుద్ర మాంత్రికులతో క్షుద్ర పూజలు చేయించారని, దీని కోసం తన తల నుంచి వెంట్రుకలను వారు పీకారని పోలీసులకు ఆమె ఫిర్యాదు చేసింది.కాగా, శివసేన (యూబీటీ) నేత, మాజీ ఎంపీ వినాయక్ రౌత్ కోడలు గిరిజ ఫిర్యాదుపై పోలీసులు స్పందించారు. ఆ నేతతో పాటు భర్త అయిన ఆయన కుమారుడిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. దీని చేస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు.

## అయోధ్య విరాళాల చోరీ- దేశవ్యాప్త సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టిన కేజ్రీవాల్



**అయోధ్య:** రామమందిరం విరాళాల చోరీ ఘటనకు బాధ్యులైనవారిని శిక్షించాలని కోరుతూ ఆప్ సంతకాల సేకరణ చేపట్టింది. ఢిల్లీలో ఆప్ నిర్వహించిన సుందరకాండ పారాయణ కార్యక్రమంలో మాజీ సీఎం కేజ్రీవాల్, ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోదియా తదితరులు పాల్గొన్నారు. రామమందిరంలో కానుకల చోరీకి పాల్పడినవారికి కఠినశిక్ష పడాలని హనుమంతుడిని ప్రార్థించినట్లు కేజ్రీవాల్ చెప్పారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సంతకాల సేకరణ చేపట్టినట్లు తెలిపారు. విరాళాల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాపాడటానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ కేసులో ప్రజలు కఠిన చర్యలు ఆశించగా, దానికి బదులుగా నిందితులను రక్షించే ప్రయత్నాలనే జరుగుతున్నాయని విమర్శించారు. ఈ సందర్భంగా ఈ ఉద్యమంలో చేరాలని కేజ్రీవాల్ ప్రజలకు పిలుపునిచ్చారు. అంతేకాదు, ఈ కేసులు న్యాయం జరిగే వరకు తన ఉద్యమం ఆగదని ఆయన స్పష్టం చేశారు. "ప్రధానమంత్రి ఏ ఒక్క దొంగనూ వదిలిపెట్టరని, వారికి కఠిన శిక్ష పడేలా చూస్తారని ప్రజలు ఆశించారు. కానీ గత కొన్ని రోజులుగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఆ దొంగలను, దోపిడీదారులను కాపాడేందుకు అన్ని రకాల ప్రయత్నాలు జరుగుతున్నట్లు కనిపిస్తోంది. భూ కుంభకోణంపై గానీ, ఆలయ నిర్మాణంలో జరిగిన కమీషన్ల దందాపై గానీ ఎలాంటి విచారణ జరగలేదు. కానుకల చోరీకి సంబంధించి కొన్ని నామమాత్రపు విచారణలు జరిపారు. ఒక నకిలీ సిట్‌ను ఏర్పాటు చేశారు. అలాగే ఒక నకిలీ ఎఫ్ఐఆర్‌ను నమోదు చేశారు. అయోధ్యలో జరిగిన ఈ ఘటన ప్రపంచవ్యాప్తంగా ఉన్న రామ భక్తుల మనోభావాలను దెబ్బతీసింది. నిందితులు దేన్నీ వదల్లేదు. దేవుడి పేరిట లక్షల, కోట్ల మంది భక్తులు ఇచ్చిన డబ్బును దోచుకున్నారు. రామ మందిరం నిర్మిస్తున్నప్పుడు కూడా పెద్ద ఎత్తున కమీషన్లు తీసుకోవడం జరిగింది. 40 రోజుల్లో 70

# క్షిపణుల తయారీలో ప్రైవేట్ సంస్థలకు గ్రీన్ సిగ్నల్- రక్షణ రంగంలో కేంద్రం కీలక సంస్కరణలు

**న్యూ ఢిల్లీ :** దేశ రక్షణ రంగంలో మరో కీలక సంస్కరణకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు సమా చారం. ఇప్పటివరకు ప్రభుత్వ రంగ సంస్థలకే పరిమితమైన క్షిపణుల తయారీలో ఇకపై ప్రైవేట్ సంస్థలకు కూడా అవకాశం కల్పిం చేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. ప్రపం చవ్యాప్తంగా భారత రక్షణ ఉత్పత్తులకు పెరుగు తున్న డిమాండ్, దేశ సాయుధ బలగాల అవస రాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ చర్యతో స్వదేశీ రక్షణ తయారీ సామర్థ్యం పెరగడంతో పాటు రక్షణ ఎగుమతులు కూడా మరింత వేగం పుంజుకునే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రక్షణ రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని క్రమంగా పెంచుతోంది. యుద్ధ విమానాలు, డ్రోన్లు, నౌకాదళానికి అవసరమైన పరికరాల తయారీలో ప్రైవేట్ సంస్థలకు అవకాశాలు కల్పించింది. ఇప్పుడు అత్యంత వ్యూహాత్మకంగా భావించే క్షిపణుల తయారీలోనూ ప్రైవేట్ రంగాన్ని భాగస్వామ్యం చేయాలని కేంద్రం యోచిస్తోంది. దీంతో ప్రభుత్వ రంగ సంస్థ భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్)పై ఉన్న ఉత్పత్తి భారం తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం భారత సాయుధ బలగాలతో పాటు మిత్రదేశాల నుంచి కూడా స్వదేశీ రక్షణ ఉత్పత్తులకు భారీ స్థాయిలో డిమాండ్ పెరుగుతోంది. అయితే ఆ అవసరాలన్నింటినీ ఒక్క బీడీఎల్ మాత్రమే తీర్చడం కష్టంగా మారుతోంది. ఈ నేపథ్యంలో



ప్రైవేట్ కంపెనీలను కూడా తయారీ ప్రక్రియలో భాగం చేయాలని కేంద్రం ప్రణాళిక రూపొందించినట్లు సమాచారం. మొదటి దశలో గగనతలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేదించే అస్త్ర మార్క్-2 క్షిపణుల తయారీకి ప్రైవేట్ సంస్థలను ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రక్రియలో ఐకామ్, అదానీ గ్రూప్, భారత్ ఫోర్జ్, టాటా గ్రూప్, మహీంద్రా గ్రూప్ వంటి ప్రముఖ సంస్థలు పాల్గొనే అవకాశం ఉందని సమాచారం.అస్త్ర మార్క్-2 క్షిపణిని డీఆర్‌డీవో అభివృద్ధి చేసింది. ఇది దృశ్య పరిధికి అవతల ఉన్న లక్ష్యాలను కూడా సమర్థంగా ఛేదించే సామర్థ్యాన్ని కలిగి ఉంది. చైనా అభివృద్ధి చేసి పాకిస్థాన్‌కు అందించిన ౹ా-15జు దీర్ఘశ్రేణి క్షిపణికి దీటుగా ఈ క్షిపణిని రూపొందించారు. భారత వైమానిక దళంలోని తేజస్ మార్క్-1ఏ, మిగ్-29, సుఖోయ్-30 ఎంకేఐ, రఫేల్ యుద్ధ విమా నాలకు ఈ క్షిపణిని అనుసంధానించను న్నారు. భారత్ అభివృద్ధి చేసిన అస్త్ర క్షిపణిపై విదేశీ దేశాలు కూడా ఆసక్తి చూపుతున్నాయి. ఇండోనేసియా ఇప్పటికే ఈ క్షిపణిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. దీంతో భవిష్యత్తులో రక్షణ ఎగుమతులు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అస్త్ర మార్క్-2తో ప్రారంభమయ్యే ఈ ప్రైవేట్ భాగస్వామ్యాన్ని తర్వాత మరింత విస్తరించాలని కేంద్రం యోచిస్తోంది. రెండో దశలో ప్రళయ్ వంటి శక్తిమంతమైన బాలిస్టిక్ క్షిపణుల తయారీలో కూడా ప్రైవేట్ రంగానికి అవకాశం కల్పించే దిశగా ఆలోచనలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. డీఆర్‌డీవో అభివృద్ధి చేసిన ప్రళయ్ క్షిపణి అత్యాధునిక సాంకేతికతతో రూపొందిం ది. డబుల్ ఇంజిన్ వ్యవస్థతో పనిచేసే ఈ క్షిపణి ధ్వని వేగానికి ఆరు రెట్లు అధిక వేగంతో ప్రయాణించి సుమారు 500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కచ్చితత్వంతో ధ్వంసం చేయగలదు. భవిష్యత్తులో భారత సైన్యానికి ఇది కీలక ఆయుధంగా మారనుంది.ప్రస్తుతం దేశ రక్షణ వ్యవస్థలో దీర్ఘశ్రేణి భూతల లక్ష్యాలను ఛేదించే క్రూయిజ్ క్షిపణులు, నెక్స్ట్ జనరేషన్ బ్రహ్మోస్, 300 కిలోమీటర్ల పరిధి కలిగిన దీర్ఘశ్రేణి గైడెడ్ రాకెట్ పినాక వంటి అత్యాధునిక ఆయుధ వ్యవస్థలను కూడా భారత్ అభివృద్ధి చేస్తోంది. వీటితో పాటు ప్రళయ్ క్షిపణి కూడా భారత రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయనుంది. ఇటీవలి కాలంలో జరిగిన సైనిక పరిణామాలు కూడా క్షిపణుల ప్రాధాన్యతను మరింత స్పష్టంగా చూపించాయి. ఆపరేషన్ సిందూర్‌తో పాటు ఇరాన్-అమెరికా మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల్లో క్షిపణులు, డ్రోన్లు మౌలిక సదుపాయాలపై ఎంతటి ప్రభావం చూపగలవో ప్రపంచం గమనించింది. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని భారత ప్రభుత్వం రక్షణతో పాటు దాడి చేసే సామర్థ్యాన్ని కూడా వేగంగా పెంచే చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో రష్యా నుంచి భారత్ కొనుగోలు చేసిన ఐదు ౹ా-400 గగనతల రక్షణ వ్యవస్థల్లో ఐదో వ్యవస్థ ఈ ఏడాది నవంబర్‌లో భారత్‌కు చేరుకోనున్నట్లు తెలుస్తోంది. అలాగే దేశ భద్రతను మరింత పటిష్టం చేసేందుకు మరో ఐదు ఎస్-400 వ్యవస్థల కొనుగోలుకు కూడా కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థలను ఆత్మాహుతి డ్రోన్లు, క్రూయిజ్ క్షిపణుల దాడుల నుంచి రక్షించేందుకు రష్యాకు చెందిన పాంట్‌సిర్ గగనతల రక్షణ వ్యవస్థను కూడా వినియోగించాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

# ఇండియా కూటమిలో ట్విస్ట్ టీవీకేతో పొత్తుకు స్టాలిన్ ససేమిరా

**చెన్నై:** తమిళనాడులో రాజకీయం మరింత వేడెక్కు తోంది. ఆ రాష్ట్రంలోని ఇండియా కూటమిలో విభేదాలు మరింత బయటపడుతున్నాయి. సీఎం జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం(టీవీకే)తో చేతులు కలిపేందుకు ద్రవిడ మున్నేట్ర కళగం(డీఎంకే) విముఖత చూపుతోంది. రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యర్థులుగా ఉన్న పార్టీలు.. జాతీయ స్థాయిలో మాత్రం కూటమిలో భాగస్వాములుగా కొనసాగవచ్చని విడుతలై చిరుతైగల్ కట్చి(వీసీకే) అధ్యక్షుడు తిరుమావళవన్ సూచించారు. దీనికి కాంగ్రెస్ మద్దతు తెలుపగా.. డీఎంకే మాత్రం ససేమిరా అంటోంది.ఈ సందర్భంగా డీఎంకే ఎంపీ గణపతి పి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. 'ఇటీ వల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత



తొమ్మిది దేళ్లుగా మాతో ఉన్న కాంగ్రెస్.. ఇప్పుడు టీవీకే కు మద్దతిస్తోంది. ఇది వెన్నుపోటుతో సమానం. మంత్రి పదవుల కోసమే కాంగ్రెస్ డీఎంకేను వదిలేసింది. ఇప్పుడు వీసీకేను మధ్యవర్తిగా వాడుకుంటూ మళ్లీ డీఎంకేను ఒప్పించే ప్రయ త్నం చేస్తోంది' అని వ్యాఖ్యానించారు. కేరళ, బెంగాల్ తరహా రాజకీయాలు తమిళనాడులో పనికిరావని రాజ్‌కుమార్ స్పష్టం చేశారు. ప్రస్తుతం. తమిళనాడులో టీవీకే మూడో ప్రధాన రాజకీయ పార్టీగా అధికార ంలోకి వచ్చిందని, దీంతో రాష్ట్ర రాజకీయ పరిస్థితులు పూర్తిగా మారిపో యాయన్నారు. అంతేకాకుం డా. ప్రస్తుతం పార్లమెంట్‌లో ఒక్క ఎంపీ కూడా లేని టీవీకేను ఇండియా కూటమిలో భాగంగా పరిగణించాలా అనే అంశంపైనా చర్చించాల్సిన అవసరముందని రాజ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. అయితే.. బీజేపీ మాత్రం ప్రాంతీయ పార్టీల బలహీనతకే ప్రయత్నిస్తోందని, అందువల్ల ప్రస్తుతం. తమిళనాడులో సిద్ధాంతపరంగా బీజేపీయే డీఎంకేకు ప్రధాన ప్రత్యర్థిగా కొనసాగుతుందని పేర్కొన్నా రు. ఇక.. డీఎంకే-కాంగ్రెస్ మధ్య ఏర్పడిన విభేదాలు ఇంకా సద్దుమణగలేదని, ఇరు పార్టీల మధ్య సంబంధాలు బలపడేందుకు మరింత సమయం పడుతుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ తమను వదులుకోవడం ద్వారా అది ఇండియా కూటమికే నష్టం చేకూరుస్తుందని ఆయన చెప్పుకొచ్చారు.


## మహిళ ఇంట్లోకి చొరబడిన డెలివరీ వ్యక్తి

**బెంగళూరు:** ఒక డెలివరీ ఏజెంట్ మహిళ ఇంట్లోకి బలవంతంగా చొరబడ్డాడు. అర్జెంట్ అంటూ బాత్‌రూమ్‌లోకి వెళ్లాడు. బయటకు వచ్చిన అతడు తన ప్రైవేట్ పార్ట్‌ను ఆ మహిళకు చూపించాడు. బాధిత మహిళ దీనిని రికార్డ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసి వాపోయింది. ఈ నేపథ్యలో ఆ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ సంఘటన జరిగింది. శనివారం సాయంతరం మారతహల్లి ప్రాంతంలోని ఒక అపార్ట్‌మెంట్‌కు ఆర్డర్ డెలివరీ కోసం ఫ్లిప్‌కార్ట్ డెలివరీ ఎగ్జిక్యూటివ్ వెళ్లాడు. తనకు అర్జెంట్ అంటూ ఒక మహిళ ఇంట్లోకి చొరబడ్డాడు. బాత్‌రూమ్ వినియోగించుకుని బయటకు వచ్చిన అతడు తన ప్రైవేట్ పార్ట్‌ను ఆమెకు



చూపించాడు. ఆ మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఆమె ప్రతిఘటించడంతో అక్కడి నుంచి పారిపోయాడు.కాగా, ఆ మహిళ ఈ సంఘటనను రికార్డ్ చేసింది. ఈ వీడియో ఆవేదన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ఇది పోలీసుల దృష్టికి వెళ్లింది. బాధిత మహిళతో

## రష్యాకు మళ్లీ షాకిచ్చిన ఉక్రెయిన్



**రష్యా :** రష్యా కు ఉక్రెయిన్ మరో షాకిచ్చింది. సమర రీజియన్లోని సిజ్రాన్ చమురు శుద్ధి కర్మాగారంపై కీవ్ డ్రోన్‌లు మెరుపు దాడి చేశాయి. దాంతో ఆయిల్ రిఫైనరీకి భారీ నష్టం వాటిల్లింది. జూలై 11-12 మధ్యలో ఈ దాడులు చోటు చేసుకొన్నాయి. ఈ విషయాన్ని ఉక్రెయిన్ అధికారులు వెల్లడంచారు. ఈ రిఫైనరీ ఏటా 8.5 మిలియన్ మెట్రిక్ టన్నుల చమురును ప్రాసెస్ చేయగలదు.ఆ రిఫైనరీ నుంచి సమర రీజియన్‌కు అవసరమైన పెట్రోల్, డీజిల్, ఏవియేషన్ ఫ్యూ యల్ వెళ్తాయి. వాటిని రష్యా సైనిక దళాలు కూడా వినియోగిస్తాయి. దీనిని రోస్‌నెఫ్ట్ కార్పొరేషన్ నిర్వహిస్తోంది. తాజా దాడితో ఇక్కడ కార్యకలాపాలను నిలిపివేశారు. గతంలో ఈ రిఫైనరీని లక్ష్యంగా చేసుకొని ఏప్రిల్ 18, మే 11వ తేదీల్లో ఉక్రెయిన్ దాడులు చేసింది. ఉక్రెయిన్ ఇక్కడితో ఆగకుండా అజోవ్ సముద్రంలో 10 ట్యాంకర్లు, నాలుగు ఫెర్రీలను

# 'మిషన్ 5 మిలియన్ ట్రీస్' కార్యక్రమానికి అమిత్ షా శ్రీకారం

**అహ్మదాబాద్ (గుజరాత్), జులై 12:** పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఇవాళ సరికొత్త హరిత విప్లవం ప్రారంభమైంది. అహ్మదాబాద్ నగరం అంతటా 50 లక్షల మొక్కలను నాటడమే లక్ష్యంగా పెట్టుకున్న'మిషన్ 5 మిలియన్ ట్రీస్' కార్యక్రమాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధికారికంగా ప్రారంభించారు.నగరంలోని సైన్స్ సిటీ ప్రాంతంలో జరిగిన ఈ సామూహిక ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు, పలు ప్లాంటేషన్ ప్రాజెక్టులకు అమిత్ షా శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన బస్సులను కూడా జెండా ఊపి ప్రారంభించారు.ప్రజల



భాగస్వామ్యం కోసం ప్రత్యేక యాప్‌ఈ పర్యావరణ ఉద్యమంలో సాధారణ ప్రజలను కూడా భాగస్వామ్యులను చేయడానికి ప్రావీజ సరికొత్త వ్యూహాలను అమలు చేస్తోంది. ప్రావీజ ౹ావఖు' మొబైల్ అప్లికేషన్ ద్వారా 'గ్రీన్ వాలంటీర్', 'మెమోరియల్ పార్క్' వంటి వినూత్న కార్యక్రమాలను ప్రమోట్ చేస్తున్నారు. ఇళ్ల వద్దే ఉచితంగా మొక్కలు నాటే సదుపాయం:నివాస ప్రాంతాలను 'గ్రీన్ సొసైటీలు'గా మార్చడానికి ఒక ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించారు. తమ ఇళ్లలో లేదా సొసైటీ ఆవరణలో మొక్కలు నాటాలనుకునే పౌరులు '' యాప్ ద్వారా రిజిస్టర్ చేసుకోవచ్చు. అలా రిజిస్టర్ చేసుకున్న వారి ఇళ్లకు అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బృందాలు స్వయంగా వచ్చి ఉచితంగా మొక్కలు నాటుతాయని గుజరాత్ ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది.


Printed **SIRIGIRI VARADARAJU**, and published by **SIRIGIRI VARADARAJU**, On behalf of **SIRIGIRI VARADARAJU**,and printed at Kranthi publications, D.NO.2-504/1 **Aditya Nagar** colony Arasavilli Srikakulam dist, **ANDHRA PRADESH STATE** 532 401 **Published at** Kranthi publications D.NO.2-504/1 Srikakulam dist, ANDHRAPRADESH STATE 532 401. Editer : **SIRIGIRI VARADARAJU** Email: navatharamraju @gmail.com **CELL : 9959007255, 8340844777**